SE – 065

VISHWA CHETHANA DEGREE COLLEGE Anekal - 562106

# I Semester B.Com./B.B.A. Examination, January/February 2026
## (SEP 2024-25)
## TELUGU
## Telugu Language – I

Time : 3 Hours Max. Marks : 80

***Instruction :*** ***All*** *questions are* ***compulsory.***

I. ఈ క్రింది ప్రశ్నలకు సరైన సమాధానం గుర్తించండి. **(10×1=10)**

1) నన్నయ ఏ శతాబ్దానికి చెందిన వారు ?
   A) 11 వ శతాబ్దం B) 12 వ శతాబ్దం
   C) 13 వ శతాబ్దం D) 14 వ శతాబ్దం

2) పాల్కురికి సోమనాథుని రచనలేవి ?
   A) అనుభవసారము B) బసవపురాణం
   C) పండితారాధ్య చరిత్ర D) పైవన్నీ

3) మొల్ల రచించిన పాఠ్యభాగం
   A) బెజ్జ మహాదేవి B) కుమారాస్త్ర విద్యా ప్రదర్శనం
   C) హనుమంతుడు సీతను చూచుట D) వాల్మీకి శ్రీరాముడు కలుపుట

4) శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం రచించిన గ్రంథాలు ఏవి ?
   A) సిద్ధేశ్వర చరిత్రం B) అహోబిల పండితీయం
   C) ఆంధ్రుల చరిత్ర సంస్కృతి D) పైవన్నీ

5) అష్టావధానంలో ఎంత మంది అవధానులుంటారు ?
   A) ఆరు మంది B) ఎనిమిది మంది
   C) ఏడు మంది D) తొమ్మిది మంది

6) ప్రాచీన కళారూపాలు
   A) యక్షగానం B) తోలు బొమ్మలాట
   C) బైలాట D) పైవన్నీ

7) తెలుగు సంస్థానాలు–సాహిత్య పోషణ అను పాఠ్యభాగం ఏ వ్యాస సంపుటి నుండి గ్రహించబడింది.
   A) తెలుగులో క్రొత్త వెలుగులు B) తెలుగు హరికథా సర్వస్వం
   C) జానపద సాహిత్యం D) హరికథలు

8) ఒక్క అక్షరం పక్క మిత్రుని వలె వచ్చి చేరే రూపాన్ని ఏమంటారు ?
   A) ఆదేశం B) సంయుక్తం C) లోకం D) ఆగమం

P.T.O.

9) త్రిక సంధి రూపం

A) ఆ, ఈ, ఏ లు B) ఎ, ఆ, ఇ, లు

C) ఈ, ఊ, ఋ, లు D) ఉ, ఆ, ఋ, లు

10) నన్నయ ఎన్ని పర్వాలను రచించారు ?

A) 4 B) 2½ C) 3 D) 1½

II. ఈ క్రింది పద్యాలలో **ఒక** దానికి భావం రాయండి. **(1×10=10)**

1) సాలప్రాంశు నిజోజ్జ్వలత్కవచు శశ్వత్కుండలోద్భాసితున్
బాలార్క ప్రతిమున్ శరాసనధరున్ బద్ధోగ్రనిస్త్రింశు శౌ
ర్యాలంకారు సువర్ణ వర్ణు ఘనుఁ గర్ణాఖ్యున్ జగత్కర్ణ పూ
ర్ణాలోలద్గుణుఁ జూచి చూపఱు ప్రభుతాశ్చర్యులై రచ్చటన్

2) దల్లి పాముల నేల ధరియింప నిచ్చు ?
దల్లి బూడిద యేల తాబూయ నిచ్చు ?
దల్లి పుచ్చునె భువి దనయునిదిరియ ?
దల్లి పుచ్చునె సుతు వల్లకాటికిని

III. ఈ క్రింది వాటిలో **నాల్గింటికి** సందర్భసహిత వ్యాఖ్యాలను రాయండి. **(4×5=20)**

1) అని గర్వించి ధుర్యోధనానుమతంబున.

2) గాటుక యిడు మూడు గన్నులగలయ.

3) తన్ను జీరికిం గొనక వీరాలాపంబు.

4) ముత్తైదువులు ఈ కుండలు పట్టుకు వస్తారు.

5) అవధానం చేస్తుంటే ప్రజలు చెవులు నిక్కించి వినేవారు.

6) ఊరిమధ్యలో అరుగుపైన ప్రదర్శన జరిగేది.

IV. ఈ క్రింది ప్రశ్నలలో **నాల్గింటికి** సంక్షిప్త సమాధానాల్ని రాయండి. **(4×5=20)**

1) భీముడు ధుర్యోధనుడి మధ్య పోరును తెల్పండి.

2) బెజ్జమహాదేవి శివుణ్ణి చూసి బాధపడిన విధానాన్ని తెల్పండి.

3) "హనుమంతుడు సీతను చూచుట" పాఠ్యభాగ సారాంశాన్ని విశదపరచండి.

4) ఆంధ్ర ప్రజలు చేసే శ్రీమంతం గూర్చి తెల్పండి.

5) 'యక్షగానం' గురించి రాయండి.

6) గ, స, డ, ద, వ దేశ సంధిని సోదాహరణంగా వివరించండి.

V. ఈ క్రింది ప్రశ్నలలో **రెండింటికి** వ్యాసరూప సమాధానాలు రాయండి. **(2×10=20)**

1) కుమారాస్త్ర విద్యా ప్రదర్శనం గూర్చి వివరించండి.

2) హనుమంతుడు సీత మధ్య జరిగిన సంభాషణను వివరించండి.

3) తోలుబొమ్మలాట గురించి వివరించండి.

4) తిరుపతి వేంకట కవుల అవధాన విద్యను వివరించండి.

---